# హరహావి



అడపా చిరంజీవి

# మాయావి

## అడపా చిరంజీవి

సెల్ నెంబర్స్

8309007803

9989043117

మొదటి ముద్రణ : e-book
kinige.com
December, 2018

© సర్వహక్కులు రచయితవి

వెల: రూ. 70/-

కవర్ డిజైన్ : ముమ్మడి హరిప్రసాద్

బుక్‌వర్క్ : అఖిలజ

కీర్తి గ్రాఫిక్స్, హైదరాబాద్

9490553331

ప్రచురణ : శ్రీ కృష్ణదేవరాయ పబ్లికేషన్స్, హైదరాబాద్

# మాయావి

డిటెక్టివ్ రంగపాణి రివాల్వింగ్ చైర్‌లో కూర్చుని న్యూస్‌పేపర్ చదువుతున్నాడు. అతడి అసిస్టెంట్ మధు ఎదురుగా కూర్చుని ఓ మర్డర్ కేసుకి సంబంధించిన ఫైల్‌ని చదవడం పూర్తిచేసి పక్కన పెట్టాడు.

సరిగ్గా అదే సమయంలో కాలింగ్ బెల్ మోగింది. మధు వెళ్లి తలుపు తెరిచాడు. ఎదురుగా క్రైమ్ బ్రాంచ్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ సత్యమూర్తిని చూసి చిరునవ్వుతో పలకరించాడు. వాళ్లు వచ్చి రంగపాణి ఎదురుగా కూర్చున్నారు.

"సత్యం, ఏమిటి విశేషాలు?" అని ప్రశ్నించాడు రంగపాణి.

"మీకు తెలియని విషయాలు ఏముంటాయి? వారం రోజులుగా

పత్రికలలో, టీవీ చానల్స్‌లో పూదరగొట్టినట్టు దెయ్యాల వార్తలు వస్తూనే వున్నాయి కదా! ఇదిగో తోక అంటే, అదిగో పులి అనేవాళ్లు ఎక్కువైపోయారు. రాత్రిళ్లు తిరగొద్దని చెబితే జనం వింటారా? వ్యక్తి స్వేచ్ఛని, స్వాతంత్ర్యాన్ని హరిస్తున్నారని గొడవ చేస్తున్నారు. అది సరిపోదని రేటింగ్ కోసం పోటీలు పడుతున్న చానల్స్‌లో చర్చావేదికలొకటి మా కొంప ముంచడానికి. ఇప్పటివరకు కొన్ని ప్రాంతాల్లో చెదురుమదురుగా కొందరు హఠాత్తుగా చనిపోయారు. వాళ్లలో నలుగురికి హార్ట్‌ఎటాక్ వచ్చి పోయారు. మిగతా వాళ్లు అనుమానాస్పదంగా చనిపోయారు.

వాళ్లందర్నీ దెయ్యాలు హత్య చేశాయని ప్రచారమైంది. రోజు వారీ గూండాలతోను తలాతోకా లేని కేసులతోను తల మునకలవుతుంటే ఈ దెయ్యాల గోల మాకేంటి అని పై అధికారులతో మొరపెట్టుకుని లోకల్ పోలీసులు చేతులు దులుపుకున్నారు. ఆపై "ఈ దెయ్యాల కేసు బాధ్యత నా నెత్తిమీద పడింది" అంటూ పూసగుచ్చినట్టు చెప్పాడు సత్యమూర్తి.

"మీరు దారి తప్పి వచ్చారు. భూత వైద్యుడి దగ్గరకు వెళ్లవలసినవారు మా వద్దకు వచ్చారు" అన్నాడు మధు.

రంగపాణి చిన్నగా నవ్వి సిగార్ వెలిగించాడు.

"దారి తప్పి రాలేదు నాయనా! ముందుగా నా ఇష్టదైవం ఆంజనేయ స్వామిని మొక్కుకున్నాను, ఈ దెయ్యాల కేసు నుంచి బయట పడేస్తే నూటొక్క కొబ్బరికాయ కొడతానని గుడి నుంచి నేరుగా ఇక్కడికొచ్చాను. మీరు తప్ప, నాకు ధైర్యం చెప్పేవాళ్లు ఇంకెవరున్నారు చెప్పు!" అని సత్యమూర్తి చెబుతూ వుండగానే వంటకుర్రాడు ట్రేలో మూడు కప్పుల టీ తెచ్చి వాళ్లముందు పెట్టాడు.

సిగార్ దమ్ముల్లాగి, గుప్పున పొగ వదిలాడు రంగపాణి. రింగులు రింగులు చుట్టుకుని వెళుతున్న పొగలాగే అతడి ఆలోచనలు తిరుగుతున్నాయి.

సమయం ఉదయం ఆరు దాటి పదిహేను నిముషాలయింది.

ముగ్గురూ టీ కప్పులు అందుకున్నారు.

మధు టీ తాగుతూనే టీవీ ఆన్ చేశాడు.

ఓ న్యూస్‌చానెల్లో లేడీ న్యూస్‌రీడర్ వార్తలు చదువుతున్నది.

‘గత రాత్రి మారుతీ బ్యాంక్ దోపిడీకి గురయింది. చిత్రమైన విషయం ఏమిటంటే, బ్యాంక్‌లో పూచికపుల్ల కూడ పోలేదని బ్యాంకు అధికారులు బల్లగుద్ది మరీ చెబుతున్నారు. దోపిడీ విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన కవరేజ్‌కి వెళ్లిన న్యూస్‌చానెల్స్ రిపోర్టర్స్‌తో బ్యాంకు అధికారులు ఆ ఒక్కమాటే చెబుతున్నారు. కావాలంటే తనిఖీ చేసుకోమని, డబ్బేమీ పోలేదని చెబుతున్నారు. దేశంలోని ప్రైవేట్ బ్యాంకులన్నింటిలోకీ ప్రఖ్యాతిగాంచిన తమ ప్రతిష్ట మంటగలుస్తుందని మారుతీ బ్యాంకువారు అసలు రహస్యం దాస్తున్నారని జనం చెప్పుకుంటున్నారు. ప్రజాభిప్రాయాన్ని కొట్టిపారేస్తూ, బ్యాంకు అధికారులు సవాలు విసురుతున్నారు. ఎవరైనాసరే వచ్చి తనిఖీలు నిర్వహించుకోవచ్చుని ధీమాను వ్యక్తం చేస్తున్నారు. తెల్లవారుజామున బ్యాంకు అధికారులతో, పోలీసులతో మా ప్రత్యేక ప్రతినిధి చేసిన ఇంటర్వ్యూ క్లిప్పింగ్స్‌ని కొద్ది క్షణాల్లో ప్రసారం చేయబోతున్నాం. డోంట్ గో బ్యాక్!” అంటూ అందమైన న్యూస్‌రీడర్ నుదురు మీద పడిన కేశాలను వెనక్కి తోసుకుంటూ వుండగానే టీవీ ఆఫ్ చేశాడు మధు.

సత్యమూర్తి ముఖంలో కత్తివేటుకు నెత్తురు చుక్కలేదు.

"ఏమిటి అలా అయిపోయారు?" అని అడిగాడు రంగపాణి.

"మూలుగుతున్న నక్క మీద తాడిపండు పడినట్టు వుంది నా పరిస్థితి సందేహం లేదు, ఈ కేసు కూడ నాకే అప్పగిస్తారు. ఊపిరి కూడ పీల్చుకోనివ్వడం లేదు. ఏం చేస్తాను, వస్తాను!" అంటూ లేచి, చేతిలోని పోలీస్ టోపీని తల మీద పెట్టుకున్నాడు సత్యమూర్తి.

❖ ❖ ❖

సంధ్యాసమయం..

కనుచీకట్లు ముసురుకుంటున్నాయి.

ప్రస్తుతానికి కొత్త కేసులేవీ లేకపోవడం వల్ల పాతకేసుకి సంబంధించిన ఓ కీలకమైన అంశం గురించి చర్చించుకుంటున్నారు డిటెక్టివ్‌లు ఇద్దరూ.

సరిగ్గా అదే సమయంలో టేబుల్ మీది ఫోన్ గణగణ మోగింది. డిటెక్టివ్ రంగపాణి రిసీవర్ తీసుకుని, "హలో..." అన్నాడు.

"మిస్టర్ రంగపాణి ఎలా వున్నారు?" క్షేమసమాచారం అడిగాడు డి.జి. కుమారస్వామి.

"బావున్నాను. మీరెలా వున్నారు?"

"ప్రస్తుతానికి బాగోలేను. చుట్టూ ఒత్తిళ్లు. పీకల మీద కత్తి పెట్టినట్టు వున్నది. ముఖ్యమంత్రి, హోంమంత్రి అర్జంటుగా మీకు కబురు పెట్టమన్నారు. ఈ పరిస్థితుల్లో మమ్మల్ని రక్షించగలిగినవారు మీరొక్కరే! రహస్య సమావేశం, ముఖ్యమంత్రి అధికార గృహంలోనే అత్యవసరంగా ఏర్పాటుచేయవలసి వచ్చింది. మీరు వెంటనే బయటుదేరి రాగలరా?"

"తప్పకుండా..."

"మీరు వస్తారని తెలుసు. ఆ నమ్మకంతోనే మీకోసం నా కారు పంపించాను. ఏ క్షణంలోనో మీ గుమ్మంలో వుంటుంది" అని కుమారస్వామి మాట పూర్తిచెయ్యకముందే ఇంటి బయటి నుంచి కారు హారన్ శబ్దం వినిపించింది.

"నేను, మధు బయలుదేరుతున్నాం..." రిసీవర్ క్రెడిల్ మీద వుంచాడు. రంగపాణి ఫోన్ సంభాషణ అర్థం చేసుకున్న మధు రివాల్వర్‌ని పౌచ్‌లో పెట్టుకుని ముందుకు కదిలాడు.

❖ ❖ ❖

ముఖ్యమంత్రిని, హోం మంత్రిని విష్ చేసి వారి ఎదురుగా వున్న చైర్స్‌లో కూర్చున్నారు డిటెక్టివ్ రంగపాణి, మధు.

ముఖ్యమంత్రి మంచినీళ్లు గడగడా తాగి, గ్లాసు టేబుల్ మీద పెట్టారు. కొన్ని క్షణాల మౌనం తర్వాత మాట్లాడటం ప్రారంభించారు.

"మిస్టర్ రంగపాణి! ఇదంతా ఎందుకు జరుగుతున్నదో మాకు తెలియడం లేదు. జంట నగరాలలో దెయ్యాలు తిరుగుతున్నాయనే ప్రచారం ఎక్కువైపోయింది. రాత్రి సమయాలలో తిరగడానికి జనం భయపడుతున్నారు. సంఘ విద్రోహక శక్తులేవో విజృంభిస్తున్నాయని మా అనుమానం. ఇదిలా వుంటే, మరోవైపు మారుతీ బ్యాంకు వార్త మరీ విచిత్రంగా వున్నది. పోలీసుల పరిశోధనలో బయటపడిన విషయం మీరే చూడండి..." అని ముఖ్యమంత్రి చెప్పగానే హోం మినిస్టర్ చేసైగ చేశాడు.

వెంటనే ఆ విశాలమైన హాలులోని లైట్లు ఆరిపోయాయి. కంప్యూటర్‌కి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Mayavi**

* * *